జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

## నిజామాబాద్

బుధవారం 18 డిసెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04


## దుబాయ్ బస్సు ప్రమాద క్షతగాత్రులను భారత్ కు రప్పించే చర్యలు తీసుకోవాలి

### కేంద్ర విదేశాంగా మంత్రి జయశంకర్ కు లేఖ రాసిన ఎంపి అరవింద్





అర్వింద్ ధర్మపురి
अरविंद धर्मपुरी
ARVIND DHARMAPURI
MEMBER OF PARLIAMENT (LOK SABHA)
NIZAMABAD, TELANGANA

MEMBER:
- Consultative Committee for the Ministry of Road Transport & Highways
- Standing Committee on Industry
- Joint Committee on Offices of Profit

Lr.No.MP/NIZAMABAD/CAMPDEL/132/2024 Date: December 17th, 2024

Respected Dr. S. Jaishankar Ji,

Subject: Need of urgent intervention for providing relief support to accident victims belonging to my Lok Sabha constituency, Nizamabad residing in UAE, Dubai - reg.

Sadar Pranam!

Sir, I am writing to bring to your immediate attention a tragic accident that occurred in Dubai, involving a bus carrying 75 passengers, many of whom are reportedly Indian nationals and from my Lok Sabha constituency, Nizamabad.

The bus, belonging to Alu Dharvesh Company, was traveling from Ajman to Khor Fakkan when its brakes failed, resulting in a catastrophic crash. As per information retrieved from locals, several passengers have suffered grievous injuries and are reportedly in a critical condition.

This incident has left their families devastated and caused deep distress and concern. This sudden and tragic loss has created an urgent need for support and assistance, both for the injured survivors and the families of the deceased. I request you to kindly facilitate the repatriation of any accident victims who are wanting to return back to their families in India. I am hopeful that through your high office you will do the needful and direct the concerned officials to provide relief support at the earliest.

Thanking you,

Yours Sincerely,

(ARVIND DHARMAPURI)

DR. S. JAISHANKAR JI
Hon'ble Minister of External Affairs
Government of India
New Delhi

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** దుబాయ్ లో రెండు రోజుల క్రితం జరిగిన బస్ ప్రమాధ భాధితులను ఇండియాకు రప్పించేలా చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింధ్ కేంద్ర మంత్రి జయశంకర్ ను కొరారు. ఈ మేరకు కేంద్రమంత్రికి ఎంపి అరవింద్ లేఖ రాశారు. దుబాయ్ బస్ ప్రమాధంలో గాయపడిన వారికి సహయక చర్యలు చేపట్టాలని కోరారు. ఇటివల దుబాయ్ లోని దర్వేష్ కంపనీలో పని చేసే 75మంది కార్మీకులు అజ్మాన్ నుచి కోర్ పక్కన్ వెలుతుండగా బస్ బ్రేక్ లు ఫెయిల్ అయి బోల్తా పడింది. ఈ ఘటనలో కోందరు చనిపోగా చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. అందులో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని బాధితులు ఉండటంతో స్పంధించిన ఎంపి కేంద్రమంత్రికి లేఖ రాసారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను..

# సజావుగా నిర్వహించాలి



### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, డిసెంబర్ 17 :** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. బోధన్ పట్టణంతో పాటు, రుద్రూర్ మండలం సులేమాన్ నగర్ లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించిన కలెక్టర్, వారికి సూచనలు చేశారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని ఆరా తీశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు.



## లగచర్ల రైతుల అక్రమ అరెస్టులు రాజ్యాంగ విరుద్ధం




## సావిత్రి బాయి పూలే పురస్కారాల కరపత్రాలను ఆవిష్కరించిన డిఇవో అశోక్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జనవరి 5వ తేదీన బిసిటియు ఆధ్వర్యంలో నిర్వహించే సావిత్రి బాయి పూలే పురస్కారాల కరపత్రాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని భారత దేశ చరిత్రలోనే స్త్రీ విద్యను ప్రవేశ పెట్టిన ఘనత ఆమెది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ,అసోసియేటడ్ అధ్యక్షులు మోహన్,గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు,ఉపాధ్య క్షులు మహేందర్,మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్,పిఅర్ టియు అధ్యక్షులు మోహన్ రెడ్డి,నవీపేట్ ఎం ఇ వో అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను..

# సజావుగా నిర్వహించాలి









శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలోని వారు వార్డు అధికారిని, గ్రామాల్లో ఉండే వారు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ, రుద్రూర్ ఎంపీడీఓ సురేష్ బాబు తదితరులు ఉన్నారు.

# లగచర్ల రైతుల ఆక్రమ అరెస్టులు రాజ్యాంగ విరుద్ధం

## నగర మేయర్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** లగచర్ల రైతుల అక్రమ అరెస్టులు మరియు థర్డ్ డిగ్రీ ప్రయోగించటం పై నిరసనగా రైతుల హక్కులను కాపాడాలని బి. ఆర్. యస్ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎమ్మెల్యే కె.టి. ఆర్ పిలుపు మేరకు నగరంలోని పులంగ్ చౌరస్తా లోగల అంబేద్కర్ విగ్రహానికి నగర మేయర్ దండు నీతు కిరణ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలనా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాచరిక పాలనా సాగిస్తుందని అమాయక గిరిజన,దళిత రైతుల భూములను అక్రమంగా లాకున్ని అల్లుడికి అప్పగించటానికి రైతులను ఆక్రమంగా అరెస్టు చేసి లొంగని వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి వేధింపులకు గురి చేయటకు నిరసన తెలిపే వారిపై ఆక్రమ కేసులు పెడుతూ వేధింపులకు గురించేస్తున్నారని ఇటువంటి ఆటవిక అరాచక పాలనను తెలంగాణ సమాజం సహించదని అన్నారు. బాధితులకు బి. ఆర్. యస్ పార్టీ అండగా ఉండుందని ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి చైర్మన్ దదన్నగారి విట్టల్ రావ్,బారసా నగర అధ్యక్షులు సిర్ప రాజు,మాజీ నూడా చైర్మెన్ ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు సుజిత్ ఠాకూర్,సత్యప్రకాష్,కరిపే రాజు,గాండ్ల లింగం,శంకర్,అరవింద్ సింగ్,రాజు,భాస్కర్,సురేష్,ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లకు యూనిఫాంలను పంపిణీ చేసిన ఎంపీడీవో

**రెంజల్, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలో మంగళవారం రోజున ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్ అధ్యక్షతన మండలంలోని 17 అంగన్వాడి సెంటర్లకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోసూపర్డంట్ ఎంపీడీఓ శ్రీనివాస్ మరియు ఆయా గ్రామాల అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వసంత్ టూల్స్ ఆధ్వర్యంలో పాఠాశాలాకు బెంచీల పంపిణి



**రెంజల్, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి ):**రెంజల్ మండల కేంద్రంలోని నీలా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠాశాలలో వసంత్ టూల్స్ దాయానంద్ రెడ్డి, ఆర్మూర్ వాసి నాగేశ్వరావు సహకారం తో పాఠాశాలకు బెంచిలను పంపిణి చేశారు.వారికి పాఠాశాల మరియు విద్యార్థుల తరుపున గ్రామస్తులు ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ నాయక్, ఉపాధ్యాయులు జలంధర్ గౌడ్,సంతోష్ రావు, లింగన్న, యూత్ సభ్యులు సద్దాం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన ఎంపీడీవో.



**రెంజల్, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి ):** మంగళవారం రోజున రెంజల్ మండల కేంద్రంలోని కల్యా పూర్ గ్రామంలో పంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆకస్మికంగా రెంజల్ ఎంపీడీవో వెంకటెష్ జాదవ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన సర్వే ఎలా చేస్తున్నారు సర్వే చేస్తున్న సమయంలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా ఇప్పటివరకు ఎన్ని ఇండ్లను సర్వే చేశారు అని ఆరా తీశారు. పంచాయతీ కార్యదర్శి యాప్ సరిగా పనిచేయడం లేదని ఎంపీడీవోకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామంలోని అర్హులైన నిరుపేదలను గుర్తించాలని ఈ సర్వేలో ఎలాంటి తప్పు దోవకు తావు లేకుండా ఆక్రమాలకు పాల్పడకుండా సర్వేను సమర్ధవంతంగా పూర్తి చేయాలని అలాగే ఇచ్చిన టార్గెట్ ను కూడా సమయంలో పూర్తి చేయాలని ఎంపీడీవో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వరకు తెరిచిన హొటళ్లు.. ముగ్గురికి జైలు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి వరకు హొటళ్లు, బేకరీలు తెరిచిన ముగ్గురికి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జైలు శిక్ష విధించారు. 1వ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. వన్టౌన్ పరిధిలోని నెహ్రూపార్క్ వద్ద అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచిన ఒలింపియా బేకరి షేక్ అమాన్ను, రైల్వేస్టేషన్ ప్రాంతంలోని స్టార్ హొటల్ షేక్ అస్లాంను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే న్యూ ప్యారడైజ్ హొటల్ వర్కర్ అత్నూర్ను అదుపులోకి తీసుకుని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ఎదుట హాజరుపర్చగా అస్లాం, అత్నూర్కు ఒకరోజు జైలుశిక్ష విధించారు. షేక్ అమాన్కు రెండురోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.